మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 12 సంచిక :361 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 22-05-2024 పేజీలు :4 వెల : 2రూ




## తెలంగాణలోని 10 యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జ్ వీసీల నియామకం

**నమస్తే హైదరాబాద్ : :**రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మంగళవారం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జి వైస్ ఛాన్స్‌లర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంచార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారుల పేర్లను ప్రభుత్వం ప్రకటించింది. కొత్త వీసీలు నియమితులయ్యేంత వరకూ వీరే బాధ్యతల్లో కొనసాగనున్నారు.యూనివర్సిటీల ఇన్‌ఛార్జ్ వీసీల జాబితా ఇదే..

ఉస్మానియా వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా దాన కిషోర్
జేఎన్‌టీయూ ఇన్‌చార్జ్ వీసీగా బుర్ర వెంకటేశం
తెలుగువర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా శైలజారామయ్యర్
అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా రిజ్వి
కాకతీయ వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా వాకాటి కరుణ
తెలంగాణవర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా సందీప్ సుల్తానియా
మహాత్మాగాంధీ వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా నవీన్‌మిట్టల్
శాతవాహన వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా సురేంద్రమోహన్
%జీచీఖఖీూ% వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా జయేష్ రంజన్
పాలమూరు వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా నదీమ్ అహ్మద్

10 యూనివర్సిటీల వీసీల పదవీకాలం ఇవాల్టితో ముగియడంతో ప్రభుత్వంలో వివిధ శాఖాధిపతులుగా పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించింది. ఇప్పటికే కొత్త వీసీల కోసం అన్ని వర్శిటీలలో సెర్చ్ కమిటీలు ఏర్పాటయ్యాయి. జాబితాలను పరిశీలించిన తర్వాత ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోనుంది. అప్పటివరకు ఇన్‌ఛార్జి వీసీలుగా ఐఏఎస్ అధికారులు బాధ్యతల్లో కొనసాగనున్నారు.





## రాష్ట్ర గీతం రెడీ.. విడుదల ఎప్పుడంటే..?

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గీతంపై ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. జూన్ 2వ తేదీన ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతో ఈ గీతాన్ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతానికి కొన్ని మార్పులు చేశారు. ఒకటిన్నర నిమిషం నిడివిలో ఈ గీతం సిద్ధం అవుతోంది. సినీ సంగీత దర్శకుడు కీరవాణితో ఈ పాటను రేవంత్ ప్రభుత్వం కంపోజింగ్ చేయించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న.. ఇంతవరకు రాష్ట్రం గీతం లేకుండేది. గతంలో జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది.

### రాష్ట్ర గీతంలో మార్పులు

తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర గీతం ఉండాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతంలో అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతాన్ని అమోదిస్తూ కేబినెట్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే తెలంగాణ ఉద్యమం కంటే ముందు ఈ గీతాన్ని రచించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే ఆ గీతం రాసిన అందెశ్రీకి కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం సూచించింది. అందులో భాగంగా అందెశ్రీ ఈ గీతంలో మార్పులు చేసి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం అమోదముద్ర వేసింది. ఆ గీతాన్ని సినీ సంగీత దర్శకుడు కీరవాణితో కంపోజింగ్ చేశారు. జూన్2న రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో.. ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది.

## మహానగరానికి దాహం దాహం..



**నమస్తే హైదరాబాద్ :** గత ఏడాది వర్షాలు లేకపోవడంతో హైదరాబాద్‌లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో ఫిబ్రవరి నెల నుంచే నీటికి డిమాండ్ ఏర్పడింది. బోర్లపై ఆధారపడే ప్రాంతాల్లోని ప్రజలు.. నగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న జలమండలిపై ఆధారపడాల్సి వచ్చింది. జలమండలి సరఫరా చేసే ట్యాంకర్లను నగరవాసులు భారీగా బుక్ చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో వేలాదిమంది ప్రజలు పూర్తిగా ట్యాంకర్లపైనే ఆధారపడ్డ పరిస్థితి వచ్చింది. దీంతో ట్యాంకర్లతో నీటిగా భారీగా సరఫరా చేసే స్థితి వచ్చింది. వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకున్నా, అవి రావడంలో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు.24 గంటల్లో ట్యాంకర్ డెలివరీదీంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. జలమండలి ఉన్నతాధికారులతో పలుసార్లు సమీక్షలు నిర్వహించి 24 గంటల్లోపు ట్యాంకర్ డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో జలమండలి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. వినియోగదారులు బుక్ చేసుకున్న 24 గంటల్లోనే ట్యాంకర్ డెలివరీ చేసే స్థాయికి చేరుకుంది. జలమండలి ఉన్నతాధికారుల నుంచి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు పక్కా ప్రణాళికతో పని చేశారు.

వాటర్ ట్యాంకర్ల సంఖ్య పెంపు.. రంగంలోకి అదనపు సిబ్బంది డయల్ యువర్ ట్యాంకర్‌లో భాగంగా.. వినియోగదారులకు వేగంగా సేవలందించేందుకు మొదటిగా వాటర్ ట్యాంకర్ల సంఖ్యను 584 నుంచి 872కి పెంచారుజలమండలి పెంచింది. కొత్త ట్యాంకర్ల కొనుగోలుతో పాటు ఇతర

2లో

## ఉద్యోగాలు ఇవ్వకుండా పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్: కేటీఆర్

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా పట్టభద్రులను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 30 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమైతే.. నియామక పత్రాలు అందజేసి రేవంత్ రెడ్డి తామే ఉద్యోగాలు కల్పించినట్లు నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.గడిచిన పదేళ్ల కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నెంబర్1గా నిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఒక బ్లాక్ మెయిలర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందన్నారు. ఇప్పటికైనా ఆలోచించి పట్టభద్రులు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా ఉన్న వాళ్లకు పట్టం కడితే ప్రశ్నించే గొంతుక అవుతారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నుంచి గోల్డ్ మెడలిస్టు.. కాంగ్రెస్ నుంచి గోల్డ్



బ్లాక్మెయిలర్‌యిస్ట్ పోటీలో ఉన్నారని ఎద్దేవా చేశారు. విద్యావంతుడు రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో తెలంగాణా అస్తిత్వాన్ని నిలబెడతారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు శాసనమండలిలో ఉండాలన్నారు. సాక్షాత్తు రాష్ట్రం దివాలా తీసిందని ముఖ్యమంత్రి చెప్పడమంటే అవగాహన రాయిత్యానికి నిదర్శనమన్నారు.. ముఖ్యమంత్రి తీరుతో రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు వెనక్కి వెళ్తాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను కాంగ్రెస్ మరోసారి దగా చేసిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ కరెంటు కోతలు నీటి కొరత ఏర్పడ్డాయని కేటీఆర్ అన్నారు.

## సిసిఎస్ ఏసీపీ ఇంట్లో ఏసీబీ రైడ్స్ కలకలం..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: నగరంలోని పలుచోట్ల ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహిస్తున్నారు. సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయనకు సంబంధించిన పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. అత్యంత సంచలనం కలిగించిన సాహితీ ఇన్‌ఫ్రా కేసును ఉమామహేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రత్యేక చీఫ్ అధికారిగా ఆయన ఉన్నారు. పెద్ద ఎత్తున సాహితీ సంస్థ మోసాలకు పాల్పడిన విషయం తెలిసిందే.

## దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణం : హరీశ్‌రావు




**నమస్తే హైదరాబాద్ :** దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణమన్న హరీశ్‌రావు.. హామీ ప్రకారం మిగతా పంటలకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. యాసంగిలో 90శాతం రైతులు దొడ్డు వడ్లను పండిస్తారన్నారు.సన్న వడ్లకు బహిరంగ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నదని.. సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వాల్సిన పరిస్థితే రాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 1.20కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పడుతుందని.. అన్నింటికి బోనస్ ఇవ్వాలంటే రూ.6వేలకోట్ల భారం పడుతుందని.. దాంటోనే సన్న వడ్లను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. సన్నం వడ్లతో రూ.400 కోట్ల మాత్రమే ఖర్చవుతుందన్నారు. యాసంగిలో రైతులు సన్నం వడ్లు పండించరని.. పండించని వడ్లకు బోనస్ ఎలా ఇస్తారని నిలదీశారు. బోనస్ ఇవ్వకుండా ఉండేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రకు తెరతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కింద ఎకరాకు ప్రభుత్వం రూ.2500 ఇవ్వాల్సి ఉందని.. వానాకాలానికి సంబంధించి ఎకరానికి రూ.15 వేల రైతుబంధు యాసంగి బకాయిలు సైతం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తారా? లేదా? అంటూ ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని స్పష్టం చేశారు. వడ్ల కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందని

2లో

# మహానగరానికి దాహం దాహం..

సోర్సుల నుంచి అద్దెకు తెచ్చుకోవడం లాంటివి చేసింది. ఇక వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లు, వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను క్రమేపి పెంచుకుంది. సరిపడా ట్యాంకర్లు ఉన్నా ఫిల్లింగ్ స్టేషన్ల దగ్గర వేచి చూసే పరిస్థితి ఉండొద్దని, ట్యాంకర్లతో పాటు పాటు ఫిల్లింగ్ పాయింట్ల సంఖ్యను కూడా పెంచారు. ఇక మూడోది..అదనపు సిబ్బందిని సమకూర్చుకుంది. ట్యాంకర్లు ఉన్నా.. వాటిని నడిపేందుకు సిబ్బంది లేకపోవడంతో, జీహెచ్ఎంసీ నుంచి కొంత మంది డ్రైవర్లను సమకూర్చుకున్నారు. దీంతో పాటు వినియోగదారులకు వేగంగా ట్యాంకర్ డెలివరీ చేసేందుకు మూడు షిఫ్టుల్లో పనిచేసేలా సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. ఇక ట్యాంకర్ల డెలివరీ, పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసింది.

# దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ లేదనడం దారుణం : హరీశ్‌రావు

హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం వడ్లు కొనకపోవడంతో రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక రైతుబంధు డబ్బులను జూన్ నెలలోనే వేయాలని.. రైస్‌మిల్లర్ల నుంచి కొనుగోలు చేసైనా సన్నబియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని మొలకలు రాక ముందే కొనుగోలు చేయాలని.. కొనుగోలు కేంద్రాల్లో లారీల నుంచి ధాన్యం దించే పరిస్థితి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆదునిక భారతానికి పునాదులు వేసింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పాలకుర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ...ఆధునిక భారతానికి పునాదులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి.ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలి

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలి: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 21:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వా అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడమే కాక నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతికగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని అన్నారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రుల వద్దకు వెళ్లి మల్లన్న గెలుపు నియోజకవర్గ పట్ట భద్రులకు ఎంత అవసరమో తెలియపరచాలని సూచించారు. జర్నలిస్టుగా పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేశారని ఆయన వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే పట్టభద్రుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆయన కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ శ్రేణులు నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలన్నారు.

# క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించాలి

- మగ్రామస్థాయిలో ప్రతి రోజూ అధికారులు విత్తన డీలర్ కేంద్రాలను పర్యవేక్షించాలి
- ఎరువుల కొరత లేకుండా చూడాలి
- ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి
- జిల్లా ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): మంగళవారం నాడు, రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని గానుగు పహాడ్ గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వానాకాలం పంటపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ.. వానాకాలం పంటపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత వహిస్తోందన్నారు. గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు విత్తనాలు, ఎరువుల కేంద్రాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడైనా ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే స్పందించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. విడి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయకూడదన్నారు. అదే విధంగా ప్యాక్ చేసిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో రైతులకు విత్తనాలు, ఎరువులపై షార్ట్ ఫిల్మ్స్ ద్వారా, పల్లెల్లో రైతు సమావేశాలు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అలాగే రైతులు అవగాహన పొందేందుకు గాను రైతు వేదికల్లో పోస్టర్ లు, బ్యానర్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకింగ్ కవర్, రసీదును రైతులు ఎంతో జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సీఎస్ శాంతి కుమారి ఆదేశాల మేరకు విత్తనాలు, ఎరువుల డీలర్ లు తప్పనిసరిగా రైతుల వారీగా మూడు రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థాయిలో ప్రతి రోజూ ఎంఏఓలు, ఏఈఓలు విత్తనాలు, ఎరువుల డీలర్ కేంద్రాలను సందర్శించి, అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని, క్షుణ్ణంగా రిజిస్టర్ లను తనిఖీ చేయాలని, అదే విధంగా రోజూ వారీ నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా కూడా ఎరువుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం పాలకుర్తి మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామ పంచాయతీలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, కొనుగోళ్లపై వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లోకి త్వరితగతిన లోడింగ్ చేసి మిల్లులకు వెంటనే తరలించాలని సూచించారు. రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించి వారి ఖాతాల్లో డబ్బులు జమ అయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకన్న, డీఏఓ వినోద్ కుమార్, డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, పాలకుర్తి తహసీల్దార్ వెంకటేశం, డీటీలు శ్రీనివాస్, దేవా, ఏఈఓలు, రైతులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33 వర్ధంతి



ఘట్కేసర్ మే 21 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రదాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్, కౌన్సిలర్లు కడపోల్ల మల్లేష్, కూతాడి రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిహెచ్ మచ్చేందర్ రెడ్డి,బొక్క సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్, రైతు సమన్వయ కమిటీ ఘట్కేసర్ మండల మాజీ అధ్యక్షులు కొంతం అంజిరెడ్డి, సొసైటీ మాజీ డెరైక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె నాగరాజు ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ మహిళా కార్యదర్శి సగ్గు అనిత, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు మామిళ్ళ చిత్తారి యాదవ్, బొక్క జంగా రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫరూక్ భాయ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్,సీనియర్ నాయకులు కత్కూరి నర్సింగ్ రావ్, సగ్గు శ్రీనివాస్, రాజారత్నం, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖయ్యూ%శీ%, నార్ల మల్లేష్ యాదవ్, మేకల సునీల్ కుమార్ , చందు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

-నాణ్యత మైన విత్తనాలు రైతులకు అందించాలి

-ఏసిపి నర్సయ్య



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాలకు చెందిన ఫర్టిలైజర్ షాప్ యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు..ఈ సమావేశానికి సిఐ మహేందర్ రెడ్డి,ఎఓ శ్రీనివాస్ రెడ్డి లతో పాటుముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఏసీపి నరసయ్య పాల్గొన్నారు.నాణ్యతమైన విత్తనాలను రైతులకు అందించాలని, స్టాక్ రిజిస్టర్ ను మైంటైన్ చేయాలని, ఏవో యొక్క సూచనలు, ఆదేశాలు పాటిస్తూ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు.నిబంధనల ప్రకారం నడుచుకోలేకపోయిన లేదా నకిలీ విత్తనాలు అమ్మినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.ఈ సమావేశంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్ఐ లు సాయి ప్రసన్నకుమార్, చెన్నకేశవులు, శ్రవణ్ కుమార్ లతో పాటు విత్తన, పర్టీలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.


# భాజాపా గెలుపు కోసం విస్తృత ప్రచారం

-మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): బిజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పాలకుర్తిలో వి విస్తృత ప్రచారం నిర్వహించిన జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవి కుమార్, నిరంజన్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రామారావు, పట్టణ అధ్యక్షులు పబ్బా.సంతోష్, పులి శ్రవణ్ కుమార్ తదీతరులు.

# కన్నుల పండుగ గా శ్రీ బోద రంగనాథ స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం




పోచారం మే 21 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధి యమనం పేట్ లో శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ గోదా రంగనాథ స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది, అనేకమంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన ఈ ఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రంగనాథ స్వామి దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ గోదా రంగనాథ స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణము ఒకే వేదికపై జరిపించడం చాలా ఆనందంగా ఉంది అని, ఈ దేవాలయం ఈవో గా రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని, కన్నుల పండుగగా జరిగిన ఈ కళ్యాణాన్ని తిలకించడానికి పోచారం పరిసర గ్రామ ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను దేవస్థాన కమిటీ మరియు దేవాదాయ శాఖ వారు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకుని వారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, మాజీ చైర్మన్ పాలగోని రాజేష్ గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు నాయకులు పోలగోని ప్రభాకర్ గౌడ్, సాయినాథ్ గౌడ్, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, స్థానిక కౌన్సిలర్లు, మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మండల్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# గోలి రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి కృష్ణారెడ్డి తండ్రి గోలి రాజిరెడ్డి 92 సంవత్సరాలు ఆయన ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గోలి కృష్ణారెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి రాజిరెడ్డి చనిపోవడం చాలా బాధాకర విషయం అని ఆయన జీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేశారని తెలిపారు. ఆ కుటుంబానికి అండగా నేను ఉంటా అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి పాండుకృష్ణ యాదవ్, బోనగిరి యాకస్వామి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు నాదేదే చల్మారెడ్డి , రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈదునూరి రామచంద్ర రెడ్డి, మర్రి మల్లారెడ్డి, చిలుకూరి చంద్రమౌళి, జక్కుల గంగరాజు, రాసాల మల్లేష్, తీగల కొండయ్య, కోన్ రెడ్డి కృష్ణారెడ్డి, ఎదునూరి సోమిరెడ్డి, తోటకూరి వెంకన్న, గనుపాక నాగరాజు, మాసం పెల్లి స్వాత్విక్, లోడంగి అశోక్, దామెర్ అనిల్ కుమార్, రెడ్డి రాజుల రమేష్, బొజ్జం సుధీర్, కావాటీ రమేష్, పూర్ణచందర్, రాజిరెడ్డి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవతా సహిత శ్రీ రేణుక ఎల్లమ్మదేవి త్రిరాత్రోత్సవాలు



పోచారం మే 21 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, ఇస్మాయిల్ ఖాన్ గూడలో ఈగ లలిత కృష్ణ ముదిరాజ్ స్వామి ఆధ్వర్యంలో, శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవతా సహిత శ్రీ రేణుక ఎల్లమ్మదేవి తిరాత్రోత్సవాలు 35వ వార్షికో కళ్యాణ మహోత్సవాలు ఘనంగా, కన్నుల విందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 30 సంవత్సరాల నుండి ఈ కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ దేవాలయం దినదిన అభివృద్ధి చెందుతూ, ఇక్కడున్న గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాలకి ఈ గ్రామ భక్తులే కాకుండా, ఘట్కేసర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి, జిల్లాల నుండి, ఈ ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు విచ్చేసి, దేవుని ఆశీస్సులు తీసుకుంటారని, అదేవిధంగా ప్రజలంతా సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారి మీద మరియు వారి కుటుంబాల మీద ఉండాలని ఆ దేవుడిని వేడుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈగ లాస్య మధు ముదిరాజ్ స్వామి, ఈగ నందిని రాము ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపల్ కౌన్సిలర్లు బాలగోని వెంకటేష్ గౌడ్, గొంగోళ్ల మహేష్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాలేష్, కృష్ణారెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాయకులు, భక్తులు, తరలివచ్చి ఆ దేవుని ఆశీస్సులు పొందారు.

# యువతకు వరం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం

**– సెట్విన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 450 విద్యార్థులకు పరీక్షలు.**

**– పరీక్షలను పరిశీలించిన సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు.**



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, వ్రాయు విధానాన్ని సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు, మేడిపల్లి సెంటర్ ఇంచార్జ్ వనజ కలిసి పరిశీలించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్,ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 450 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇక్కడ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. 3 రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు అవకాశాన్ని వినియోగించుకొని వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

# ఇనుముల లక్ష్మి ఆరోగ్యానికి పూర్తి ఉచిత వైద్యాన్ని అందిస్తాం -స్టేట్ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండలంలోని చౌడూర్ గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు వారి తల్లి ఇనుముల లక్ష్మి కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురయింది , విషయం తెలుసుకున్న స్టేట్ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు తన నాయకుల కార్యకర్తలతో ఇనుముల నాగరాజు ఇంటికి దగ్గరికి వెళ్లి వారి తల్లి లక్ష్మిని పరామర్శించారు, ఈ సందర్భంగా స్టేట్ ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ, ఇనుముల లక్ష్మికి పూర్తి ఉచిత వైద్యాన్ని డాక్టర్ పేరమండ్ల రామకృష్ణ కి అందించాలని ఆదేశించారు. లక్ష్మికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలోని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర పాండు కృష్ణ యాదవ్, గుగులోతు రాజేందర్ ,గనుపాక నాగరాజు ,గానుపాక ప్రదీప్, బోనగిరి యాక స్వామి, బానోతు వెంకన్న, శ్రీనివాస్, సోషల్ మీడియా స్వాతిక్, కార్యక్రమంలో,తదితరులు పాల్గొన్నారు

# లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చ ట్టరీత్యా నేరం,



నమస్తే హైద్రాబాద్ సూర్యాపేట పుట్టబోయేది ఆడబిడ్డ మగ బిడ్డ అని పరీక్షలు చేసి తెలుసుకొనినా, ఆడపిల్ల అని తెలుసుకొని అబార్షన్లు చేసిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకట్రావు హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరములో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గర్భధారణ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టం పై సమీక్షించి. చట్ట0పై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాలో అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులే కాకుండా డివిజన్ల ఆర్డీవోలు కూడా వారిపరిది లో నిర్వహిస్తున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లను విరివిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా విద్యాధికారుల సహకారంతో పాఠశాలలు కళాశాలలు డిగ్రీ కళాశాలలు వైద్య కళాశాలలో మరియు కేజీబీవీ పాఠశాలలలో ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్నచోట చట్టం యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యత పై ప్రచార సామాగ్రి, కళాజాతతో ప్రచారం చేయాలన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు పాల్గొని ఈ చట్టమును అమలు చేయాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెంట్ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ఆడపిల్లలకు మరియు స్త్రీలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలపై , చట్టాలపై ప్రచారం చేయాలన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అబార్షన్లు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సహకారంతో గ్రామాలలో ఆర్ఎంపీలకు అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం జిల్లాలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, తీసుకున్న చర్యలపై వివరించినారు. జిల్లాలో ప్రతి 1000 మంది బాలురకు 907 మంది బాలికలు మాత్రమే ఉన్నారని, ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తుందని,, ఆడపిల్లలని కనాలని, ఎదగనివ్వాలని, చదివించాలని కోరినారు. ఇండియన్ రెడ్ క్రాస్ చైర్ పర్సన్ శ్రీమతి ఇరుగు కోటేశ్వరి మాట్లాడుతూ, ఈ చట్టమును కచ్చితంగా అమలు చేయాలని, మా సంస్థ తరపున మా ప్రతినిధులు పాల్గొని సహకారము అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డీవోలు కోదాడ సూర్యనారాయణ ,హుజూర్నగర్ శ్రీనివాస్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మసూద్ రాజు ,జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ కుమార్,వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి వెంకటరమణ డాక్టర్ జయ శ్యామ సుందర్, డాక్టర్ నాజియా , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు జిల్లా మీడియా అధికారి అంజయ్య గౌడ్ పాల్గొనినారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి ఈనెల 27న జరగనున్న పట్లభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా గెలిచిన వారు పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని ఏలిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని మొత్తం అప్పుల ఊబిలో కి నెట్టారని చెప్పారు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తన సొంత సంక్షేమాన్ని చూసుకున్నారని ఆయన అన్నారు . గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న ఒక శక్తిగా నిలిచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి పోటీగా అత్యధిక ఓట్లు సాధించారని అని చెప్పారు ఈసారి ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీని తీసుకురావడానికి మండల పరిధిలోని అందరూ ప్రజాప్రతినిదులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సైనికులవలె పని చేయాలని ఆయన కోరారు. జూన్ 2న జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అన్ని గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని ఆయన అన్నారు రైతులు పండించిన సన్నధాన్యానికే రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనసు ప్రకటించిందని అని చెప్పారు రానున్న రోజుల్లో రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యాన్ని సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు రైతులందరికీ రైతుబంధు పథకం కింద నిధులను వారి ఖాతాలో జమ చేశారని చెప్పారు రానున్న రోజుల్లో రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా అమలు చేసి తీరుతారని ఆయన చెప్పారు గత ప్రభుత్వము లో రైతు సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ పార్టీ నేడు కావాలనే రైతులను రెచ్చగొట్టడానికి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన చెప్పారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం కోసం ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు పార్టీలో చురుకుగా పనిచేసిన వారికే అవకాశం కల్పిస్తామని అని చెప్పారు ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మి లాల్ ఆవిలమల్లు సర్పంచ్ జోజి , సుంకరి జనార్దన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య. నవీన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజేష్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు .గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం. ఈ నెల 27వ తేదీన జరిగే నల్లగొండ , వరంగల్, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు ,ప్రశ్నించే గొంతుక , బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ లో కేంద్రం లో తహశీల్దార్ , ఎంపి డి ఓ మున్సిపల్ కార్య లయా ల్లో ప్రచారం నిర్వహించారు.లిఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్ , కల్లేట్లపల్లి శోభన్ బాబు, దుపటి రవి, బర్ల వెంకన్న,సంకేపల్లి నరోత్తం రెడ్డి, మూల వెంకట్ రెడ్డి, యాకుబ్ , బెడిదే కరుణాకర్,త్రిశుల్, వెంకన్న జగన్,కృష్ణ, మల్లేశ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు...

# కోడ్ ముగియగానే రేషన్ కార్డుల జారీ చేస్తాం:పొంగులేటి



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో ఎన్నికల కోడ్ ముగియగానే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇల్లు లేని ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. అర్హులందరికీ కొత్త పెన్షన్లు కూడా ఇస్తామని, ఆగష్టు 15లోగా రుణమాఫీ చేస్తామన్నారు.అలాగే అన్ని గ్రామాల్లో పాఠశాలలు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించి, ఇచ్చిన హామీలలో భాగంగా "ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం"అని ఆయన హామీ ఇచ్చారు.

# వ్యాయామం చేసే సమయంలో మీ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకునే పద్ధతులు



శీతాకాలపు సాయంత్రం ఒళ్ళంతా కరుళ్ళు కట్టేసినట్టు, కీళ్ళన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయి నేను కదలనని మొరాయిస్తుంది. అలాంటప్పుడే మన మనస్సులో "వ్యాయామం" అనే అత్యద్భుతమైన ఆలోచన పుట్టుకొస్తుంది. టకాటకా ఏదో ఒక జిమ్ లో చేరిపోవడమో, యోగా మొదలుపెట్టడమో, సొంతంగా యూట్యూబ్ చూస్తూ ఏదో ఒక ఎక్సరసైజ్ చేసేయడమో చేసేస్తాం. కానీ, ఒక రెండురోజులు చేయగానే మొదలవుతాయి అసలు తంటాలు ఒళ్ళు నొప్పుల రూపంలో! అలా ఒళ్ళు నొప్పులు రాగానే "అమ్మో! నా వల్ల కాదు! ఇంక మానేస్తా వ్యాయామం" అనిపిస్తుంది. కానీ అలాంటప్పుడే మనం పట్టుదలతో ముందుకు సాగాలి. అయితే మరి ఒళ్ళు నొప్పులు అంటారా? అక్కడికే వెళ్తున్నాం మనం ఇప్పుడు. అసలు వ్యాయామం చేస్తుంటే అంత ఒళ్ళు నొప్పులు ఎందుకు వస్తాయి? వాటిని మనం ఏ విధంగా నిర్వహిస్తూ ముందుకు సాగాలి? %దీఆశీఅఱఅ్‌ఖఎశ్రీవ%, విటమిన్ సప్లిమెంట్ల వంటి అదనపు సప్లిమెంట్లు ఎలా? ఎంత మోతాదులో ఎటువంటి సందర్భాలలో తీసుకోవాలి? అనేటటువంటి కొన్ని విషయాల గురించి ఇప్పుడు మాట్లాడుకుందాం.అసలు వ్యాయామం చేస్తుంటే అంత ఒళ్ళు నొప్పులు ఎందుకు వస్తాయి? మనం ఫిట్‌గా బలంగా ఆరోగ్యంగా చురుకుగా ఉండాలంటే వ్యాయామం ఖచ్చితంగా చేయాలి. అయితే మధ్య మధ్య అవసరమైనంత విశ్రాంతి కూడా ఇవ్వాలి. ఎందుకంటే అలసిన శరీరం విశ్రాంతి కోరుకుంటుంది. అన్ని వ్యాయామాలూ, ముఖ్యంగా కఠినమైన వ్యాయామాలు శరీరాన్ని ఒత్తిడికి గురిచేస్తాయి. ఇలాంటప్పుడు హార్మోన్లు ఎంజైముల స్థాయిలు హెచ్చుతగ్గులకు గురై శరీరం వాపునకు గురవుతుంది. ఈ క్రమంలో మీరు చేసే వ్యాయామాలు మీ శరీరానికి చాలా మేలు చేస్తాయి. కొద్దిపాటి వ్యాయామంతో కండరాల పెరుగుదల, కొవ్వు తగ్గటం, ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడటం, గుండె పనితీరు మెరుగవటం వంటి లాభాలెన్నో మీకు లభిస్తాయి. అయితే ఆ మంచి మార్పులు జరగడానికి మీ శరీరానికి సమయం ఇవ్వాలి. వ్యాయామానికి వ్యాయామానికి మధ్య కొద్దిగా విరామం ఇవ్వాలి. "ఎక్సరసైజ్ రికవరీ" అనే ఈ ప్రక్రియ శరీరానికి ఎంతో మేలు చేస్తుంది.వ్యాయామానికి విరామం, శరీరానికి కోలుకునే సమయం ఇవ్వకపోతే ఏమవుతుంది? వ్యాయామం వల్ల శరీరం శ్రమకు గురవుతుంది. కేలరీలు ఎక్కువగా ఖర్చవుతాయి. ఆ నష్టాన్ని సరిచేయడానికి శరీరం మన రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపిస్తుంది. శరీరంలోని కణజాలాలు %-% కండరాలు, ఎముకల నుండి గుండె, ఊపిరితిత్తుల వరకు %-% కోలుకున్నప్పుడు, అవి మునుపటి కంటే కొంచెం ఫిట్‌గా మారతాయి. అందువల్ల మళ్ళీ అదే వ్యాయామం చేసినప్పుడు అంత ఎక్కువగా కేలరీలు ఖర్చు కావు. కానీ శరీరం ఫిట్ గా ఉండాలంటే కేలరీలు ఖర్చవ్వాలి. అందుకే మధ్య మధ్య ఇచ్చే విరామాలు వల్ల శరీరం కోలుకొని, మళ్ళీ మళ్ళీ కేలరీలను ఖర్చు చేస్తూ ఉంటుందన్నమాట. ఈ విరామాలు లేకపోతే శరీరం ఈ రకమైన మార్పులకు లోను కాదు. మనకు జరగవలసినంత లాభం మనకు దక్కదు.

# ఎండాకాలం పాలు తాగితే ఏమవుతుందో తెలుసా..?



పాలు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి ఎంతో ముఖ్యమైన అనేక రకాల పోషకాలు పాలలో ఉంటాయి. పాలు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా పాలు తాగడం వల్ల ఎముకలకు బలాన్ని ఇస్తాయని చిన్నప్పటి నుంచి ఇప్పటి వరకు వింటూనే ఉంటాం. అయితే వేసవిలో పాలు తాగితే పొట్టకు వేడి చేస్తుందని, ఎండాకాలంలో పాలు తాగడం పూర్తిగా మానేసేవాళ్ళు కొందరు ఉంటారు. ఈ రోజు మనం వేసవిలో పాలు తాగడానికి సరైన మార్గం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం..ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కడుపులో ఎసిడిటీని కలిగించే అవకాశం ఉన్నందున, ఖాళీ కడుపుతో పాలు ఎప్పుడూ తాగకూడదు. మీరు ఎప్పుడైనా ఖాళీ కడుపుతో పాలు తాగుతున్నట్లయితే, ఖచ్చితంగా దానితో ఏదైనా నట్స్ తినండి. ఇది మీ కండరాలను బలపరుస్తుంది. వేసవిలో, చల్లని పాలు తాగడం ద్వారా మీ రోజును ప్రారంభించండి. ఎందుకంటే వేడి పాలు తాగడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. అందుకే వేసవిలో వేడి పాలకు బదులుగా చల్లని పాలు తాగాలి. ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. చలికాలంలో గోరువెచ్చని పాలు తాగాలి. ఇలా చేయడం వల్ల రోజంతా ఎనర్జిటిక్ గా ఉంటారు.వ్యాయామం తర్వాత, ఎక్సర్‌సైజ్ సమయంలో పొరపాటున కూడా పాలు తాగవద్దు. అలా కాకుండా మీ వ్యాయామం పూర్తైన అరగంట తర్వాత మాత్రమే పాలు తాగాలి. దీంతో శరీరానికి పుష్కలమైన పోషకాలు అందుతాయి. మీకు జలుబు లేదా ఫ్లూ ఉంటే, పొరపాటున కూడా చల్లని పాలు తాగవద్దు. అటువంటి పరిస్థితిలో గోరువెచ్చని, వేడి పాలు తాగాలి. దీంతో మీరు గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

# చెలరేగిన శ్రేయస్, వెంకటేశ్.. హైదరాబాద్ చిత్తు..




కోల్‌కతా నైట్ రైడర్స్ అదరగొట్టింది. టోర్నీ నుంచి చెలరేగి ఆడుతోన్న ఆ జట్టు మంగళవారం (మే 21) సన్ రైజర్స్ హైదరాబాద్ ను చిత్తు చేసి ఫైనల్ లోకి దూసుకెళ్లింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరిగిన ఈ క్వాలి ఫైయర్ మ్యాచ్ లో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 19.3 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది. రాహుల్ త్రిపాఠి (55) అర్ధశతకం చేయగా, క్లాసెన్ (32), కమిన్స్ (30) మినహా మరే బ్యాటర్లు రాణించకపోవడంతో ఎస్ ఆర్ హెచ్ నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. కోల్‌కతా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3, చక్రవర్తి 2, అరోరా, రాణా, నరైన్, రస్సెల్ ఒక్కో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన కోల్‌కతా కేవలం 13.4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. వెంకటేశ్ అయ్యర్ (28 బంతుల్లో 51 నాటౌట్, 5 ఫోర్లు, 4 సిక్సర్లు), శ్రేయస్ అయ్యర్ (24 బంతుల్లో 58 నాటౌట్, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధశతకాలతో తమ జట్టును గెలిపించారు.

కోల్‌కతా నైట్ రైడర్స్ (ప్లేయింగ్ %శ×):

రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సునీల్ నరైన్, వెంకటేష్ అయ్యర్, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), రింకు సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణదీప్ సింగ్, మిచెల్ స్టార్క్, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, వరుణ్ చకరవర్తి

ఇంపాక్ట్ ప్లేయర్లు:

అంకుల్ రాయ్, మనీష్ పాండే, నితీష్ రాణా, %ఖూ% భరత్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్

సన్‌రైజర్స్ హైదరాబాద్ (ప్లేయింగ్ %శ×):

%ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, నితీష్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్(వికెట్ కీపర్), అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, పాట్ కమిన్స్(కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, విజయకాంత్ వియాస్కాంత్, టి నటరాజన్

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..